# పూర్వయుగ అధ్యయనం

1. ప్రాచీన శిలాయుగ మానవుడు వాడిన పనిముట్లు ఎక్కడ లభించాయి?
   ఎ) సింధూ నది లోయలో  బి) గంగా నది లోయలో
   సి) సోన్ నదీ లోయలో  డి) కోసీ నదీ లోయలో
2. ఏ యుగంలో మానవుడు నిప్పును కనుగొన్నాడు?
   ఎ) ప్రాచీన శిలాయుగం  బి) మధ్య శిలాయుగం
   సి) నవీన శిలాయుగం  డి) లోహ యుగం
3. మొట్టమొదటగా లోహాన్ని వాడినవారు?
   ఎ) ద్రావిడులు  బి) ఆర్యులు  సి) సిథియన్‌లు  డి) కుషానులు
4. ''పాలియోలిథిక్'' అంటే?
   ఎ) పాత రాతి యుగం  బి) కొత్త రాతి యుగం  సి) కాంస్య యుగం  డి) లోహ యుగం
5. కౌటిల్యుడిని అర్థశాస్త్రం దేనిని గురించి వివరించింది?
   ఎ) ఆర్థిక వ్యవస్థ  బి) పన్నుల విధానం
   సి) రాజుల గుణగణాలు  డి) రాజ్య పరిపాలన
6. సంస్కృతంలోని తొలి చారిత్రక గ్రంథం?
   ఎ) అమరకోశం  బి) రాజతరంగిణి  సి) అభిజ్ఞాన శాకుంతలం  డి) గాథా సప్తశతి
7. సంస్కృత భాషలోని మొట్టమొదటి నిఘంటువు? (టెట్ – జూలై 2011)
   ఎ) కల్హనుని రాజతరంగిణి  బి) అమరసింహుని అమరకోశం
   సి) పతంజలి మహాభాష్యం  డి) పాణిని అష్టాధ్యాయి
8. జైనమత గ్రంథాలను ఏమని పిలుస్తారు?
   ఎ) అంగాలు  బి) త్రిపిటకాలు  సి) దర్శనాలు  డి) ఆర్యసత్యాలు
9. కిందివాటిలో ప్రాకృత భాష గ్రంథం?
   ఎ) నాగార్జుని 'సుహృల్లేఖ'  బి) శర్వవర్మ 'కాతంత్రం'
   సి) హాలుని 'గాథా సప్తశతి'  డి) చరకుని 'చరకసంహితం'
10. నృపతుంగుని 'కవిరాజ మార్గం' ఏ భాషలోనిది?
    ఎ) ప్రాకృత భాష  బి) సంస్కృత భాష  సి) తెలుగు భాష  డి) కన్నడ భాష
11. 'విక్రమార్జున విజయం'ను రచించినది?
    ఎ) కాళీదాసు  బి) నాగార్జునుడు  సి) పంప  డి) తెనాలి రామకృష్ణ
12. హర్షుని కాలంలో సందర్శించిన చైనా యాత్రికుడు?

SAKSHI

ఎ) హ్యూయాన్‌త్సాంగ్ బి) ఇత్సింగ్ సి) ఫాహియాన్ డి) చాంగ్ లీ

13. "సి-యూ-కీ"ని రచించినవారు?

ఎ) అల్‌మసూది బి) ఆల్ బెరూని సి) హ్యూయాన్‌త్సాంగ్ డి) ఫాహియాన్

14. గజనీ మహమ్మద్ ఆస్థానాన్ని అలంకరించిన విద్వాంసుడు? (టెట్ – జూలై 2011)

ఎ) ఫాహియాన్ బి) ఇత్సింగ్ సి) హ్యూయాన్‌త్సాంగ్ డి) ఆల్ బెరూనీ

15. 'తుగ్లక్ నామా'ను రచించినవారు?

ఎ) ఆల్ బెరూనీ బి) అమీర్ ఖుస్రూ సి) జియాఉద్దీన్ బరౌనీ డి) ఫిరోజ్‌షా తుగ్లక్

16. చరిత్ర పూర్వయుగ విశేషాలకు ఆధారాలు?

ఎ) శిల్పాలు బి) చిత్రాలు సి) శిథిల గృహాలు డి) పైవన్నీ

17. కిందివాటిలో సరికానిది?

ఎ) గౌతమీ బాలశ్రీ – నానాఘాట్ శాసనం బి) సముద్రగుప్తుడు – అలహాబాద్ శాసనం

సి) ఖారవేలుడు – హాతిగుంఫా శాసనం డి) రెండవ పులకేశి – ఐహోల్ శాసనం

18. భారతదేశంలో మొదటి శిలా శాసనాలు వేయించినవారు?

ఎ) సముద్రగుప్తుడు బి) అశోకుడు సి) కనిష్కుడు డి) పైవన్నీ

19. కనోజ్ రాజ్య ప్రజాజీవనం గురించి వర్ణించిన అరబ్ యాత్రికుడు?

ఎ) ఆల్ మసూది బి) అబ్దుల్ రజాక్ సి) అమీర్ ఖుస్రూ డి) జియాఉద్దీన్ బరౌనీ

20. కిందివాటిలో సంస్కృత భాష గ్రంథం కానిది?

ఎ) శిలప్పాదికారం బి) బృహత్కథామంజలి సి) కితాబ్-ఉల్-హింద్ డి) పైవన్నీ

21. భారతదేశ విశిష్ట లక్షణం?

ఎ) లౌకికతత్వం బి) సామాజిక వైవిధ్యం

సి) భిన్నత్వంలో ఏకత్వం డి) ఆచార సంప్రదాయాలు

22. భారతదేశాన్ని "ప్రపంచ సంగ్రహ స్వరూపం"గా అభివర్ణించడానికి గల కారణం?

ఎ) భిన్నత్వంలో ఏకత్వం బి) సాంస్కృతిక భిన్నత్వం

సి) ఏకత్వంలో భిన్నత్వం డి) భౌగోళిక భిన్నత్వం

23. ప్రపంచంలో ప్రధానంగా మాట్లాడే 30 భాషల్లో భారతీయ భాషల సంఖ్య? (టెట్ – జూలై 2011)

ఎ) 11 బి) 9 సి) 5 డి) 6

24. మనదేశంలో ఎన్ని కులాలున్నాయి?

ఎ) 9746 బి) 7846 సి) 6748 డి) 8848

25. మన రాజ్యాంగం గుర్తించిన భాషలు?

ఎ) 9 బి) 18 సి) 20 డి) 22

26. త్రవ్వకాల ఫలితంగా లభించిన వస్తువులు కిందిదానికి చెందుతాయి? (టెట్ – జూలై 2011)

SAKSHI

ఎ) ఉత్ఖాతనం బి) ఫిరంగులు సి) చిత్రవస్తువులు డి) గొట్టపు బావి

27. మానవుని పుట్టుక గురించి అధ్యయనం చేయడానికి ఏ శాఖ విషయ జ్ఞానం అవసరం? (టెట్ – జూలై 2011)

ఎ) ఆంథాలజీ (Anthology) బి) కాస్మాలజీ సి) ఆంత్రపాలజీ డి) ఆర్కియాలజీ

28. ఏ కాలంలోని వస్తుమార్పిడి పద్ధతి భవిష్యత్తు వర్తక వాణిజ్యాలను ప్రోత్సహించింది? (టెట్ – జూలై 2011)

ఎ) పాత రాతి యుగం బి) మధ్య శిలా యుగం

సి) కొత్త రాతి యుగం డి) కాంస్య యుగం

29. సింధు నాగరికతకు మెసపటోమియా నాగరికతకు మధ్య గల సారూప్యతను తెచ్చిన అంశం? (టెట్ – జూలై 2011)

ఎ) ఆర్థిక వనరులు, వాటి వినియోగం బి) భాష

సి) సహజ పరిస్థితులు డి) జీవన విధానం

30. పూర్వ చారిత్రక యుగాన్ని తెలుసుకోవడానికి తోడ్పడే ఆధారాలు?

ఎ) పురావస్తు శాస్త్రం బి) లిఖిత ఆధారాలు

సి) మానవ శాస్త్రం డి) పురావస్తు శాస్త్రం, మానవ శాస్త్రం

31. హరప్పా త్రవ్వకాలను అధ్యయనం చేసినవారు?

ఎ) మార్టిమర్ వీలర్ బి) జాన్ మార్షల్

సి) స్టూవర్ట్ బ్రాడ్ డి) బి.సి. దత్

32. ఆదిమ మానవులు ఉపయోగించిన వస్తువులను ''ప్రాచీన కాలపు మనుష్యులు''గా వర్ణించారు?

ఎ) మార్టిమర్ వీలర్ బి) జి.ఎస్. చతుర్వేది సి) సర్ జాన్ మార్షల్ డి) పైవన్నీ

33. 'లార్వా' తర్వాత వెంటనే ఆవిర్భవించింది?

ఎ) వృక్షజాతి బి) జంతుజాలం సి) ప్లాజిలెట్ట డి) మానవుడు

34. ఆధునిక మానవులకు సమీప పూర్వీకులు?

ఎ) అస్ట్రో పిథికస్ బి) రామ పిథికస్ సి) హోమో ఎరక్టస్ డి) హోమో సెఫియన్స్

35. మానవ నాగరికత పరిణామ క్రమం ఏ యుగంతో ప్రారంభమైంది?

ఎ) పాత రాతి యుగం బి) మధ్య శిలా యుగం

సి) నవీన శిలా యుగం డి) కాంస్య యుగం

36. 'జిగ్గురాత్'లు అంటే?

ఎ) సుమేరియాలోని పట్టణ దేవాలయాలు బి) మెసోపటేమియాలోని పరిపాలన కేంద్రాలు

సి) ఈజిప్ట్‌లోని మమ్మిలు డి) సింధూ నాగరికతలోని కాల్చిన ఇటుకలు

37. మానవుడు ఉపయోగించిన తొలి లోహం?

ఎ) ఇనుము బి) రాగి సి) కాంస్యం డి) తగరం

38. మొట్టమొదటగా క్యాలెండర్‌ను రూపొందించినవారు?

ఎ) ప్రాచీన భారతీయులు బి) ప్రాచీన ఈజిప్షియన్లు సి) చైనీయులు డి) గ్రీకులు

39. అక్షరాల రూపకల్పన చేసినవారు?

ఎ) ఈజిప్షియన్లు బి) ఫెనిషియన్లు సి) హిబ్రులు డి) ఏబ్రూస్కన్‌లు

40. ''చైనా మహాకుడ్యాన్ని'' నిర్మించినవారు?

ఎ) 'చౌ' వంశస్థులు బి) 'షాంగ్' వంశస్థులు

సి) 'హంగ్' వంశస్థులు డి) 'చింగ్' వంశస్థులు

**జవాబులు**

1) సి 2) బి 3) ఎ 4) ఎ 5) డి 6) బి 7) బి 8) ఎ 9) సి 10) డి 11) సి 12) ఎ 13) సి 14) డి 15) బి 16) డి 17) ఎ 18) బి 19) ఎ 20) డి 21) సి 22) డి 23) బి 24) సి 25) డి 26) ఎ 27) సి 28) సి 29) ఎ 30) డి 31) బి 32) ఎ 33) సి 34) డి 35) ఎ 36) ఎ 37) బి 38) బి 39) బి 40) డి

SAKSHI